**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 15, 2019.**

రెవెన్యూ ఉద్యోగస్తులలో మానసిక ఉల్లాసం కోసం డిసెంబర్ నెల లో 13, 14, 15 తేదీల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు.

శుక్రవారం జాయింట్ కలెక్టర్ తన సమావేశ మందిరంలో జిల్లాలోని సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలతో రెవిన్యూ క్రీడల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే రెవెన్యూ ఉద్యోగస్తుల మానసిక స్థైర్యాన్ని పెంపొందించే విధంగా మూడు రోజుల పాటు క్రీడలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. డివిజినల్ వారీగా టీమ్లను సెలెక్ట్ చేసి వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందినవారికి ప్రోత్సహించే విధంగా ప్రశంస పత్రాలు అందించే విధంగా రెవెన్యూ అసోసియేషన్ పనిచేస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్-2 జి.రాజకుమారి, రంపచోడవరం ఐటిడిఏ పిఓ నిషాంత్ కుమార్, సబ్ కలక్టర్లు ఆర్.మహేష్ కుమార్, సివి ప్రవీణ్ ఆదిత్య, ఆర్.డి.ఓ.లు భవానీశంకర్, మల్లిబాబు, చిన్ని కృష్ణ, రమణ, మైన్స్ డిడి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.